సాగు భారం.. విత్తనంపై ప్రభావం..!

పెట్టుబడుల భారం ఖరీఫ్ సాగు రైతులను వెంటాడుతోంది. వరుస కరువులతో చేతిలో చిల్లిగవ్వ లేక రైతులు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది పంట సాగుకు మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. సబ్సిడీ ద్వారా అందించే విత్తన వేరుశనగ కొనుగోలుకు సైతం చేతిలో చిల్లిగవ్వ లేక అన్నదాతలు విత్తన రిజిస్ట్రేషన్‌పై ఆసక్తి చూపడం లేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అందించే అన్నదాత సుఖీభవపైనే రైతులు ఆశలు పెట్టుకున్నారు.

- ◆ సబ్సిడీ వేరుశనగ రిజిస్ట్రేషన్ సాధారణం
- ◆ పెట్టుబడి భారంపై రైతుల దిగులు
- ◆ అన్నదాత సుఖీభవ సాయంపైనే ఆశలు
- ◆ 30 శాతంమంది రైతులే రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

ఖరీఫ్ సాగుకు సంబంధించి ఇప్పటికే వ్యవసాయ పనులు మొదలయ్యాయి. ప్రభుత్వం కూడా సబ్సిడీ విత్తన వేరుశనగను ప్రారంభించింది. ఇందులో భాగంగా కళ్యాణదుర్గం వ్యవసాయ డివిజన్‌కు కె-6, 1812, టీసీ-1694 రకం వేరుశనగ విత్తనాలను కేటాయించారు. ఇప్పటికే కొందరు రైతులు కందిసాగు మొదలు పెట్టారు. ఇంకొందరు ప్రయివేటు వ్యాపారులతో వేరుశనగ కొనుగోలు చేసి విత్తనం సిద్ధం చేసుకుని సాగుకు సన్నద్ధమయ్యారు.

అన్నదాతకు పెట్టుబడి బెంగ

వేరుశెనగ సాగు చేయాలంటే విత్తనానికే సుమారు రూ.6వేలు ఖర్చు అవుతుంది. ఎరువులు, సేద్యాలు కలిపితే ఎకరాకి రూ.10వేలు పైమాటే. ఇలా ఐదెకరాలున్న రైతులు వేరుశెనగ సాగు చేయాలంటే సుమారు రూ.50వేలు పెట్టుబడి ఖర్చు వస్తుంది. ఆతరువాత మందుల పిచికారులు, కలప నివారణలు, పంటల తొలగింపు తెక్కగడితే ఎకరాకి మరోరూ.5వేలు వెచ్చించాలి. ఇంత చేసినా దిగుబడి రాకపోతే రైతు ఆర్థిక భారాలతో నలిగి పోవాల్సిందే. గత కొన్నేళ్లుగా ఇలాంటి పరిస్థితులే ఈ ప్రాంతంలో చోటు చేసుకుంటున్నాయి. విత్తన వేరుశనగ పూర్తి ధర క్వింటాళ్లు రూ.9300 కాగా రూ.3720 ప్రభుత్వం సబ్సిడీ రూపంలో అందిస్తోంది. రూ.5580 మాత్రమే రైతు వాట చెల్లించాలి. రైతులకు మూడు బస్తాలు అంటే 90 కేజీలు మాత్రమే సబ్సిడీ విత్తనం అందుతోంది. ఒక ఎకరం పొలానికి మాత్రమే ఈవిత్తనం సరిపోతుంది. మిగిలిన విస్తీర్ణానికి ప్రయివేటు వ్యాపారులతో రైతు అధిక ధరలో కొనాల్సిన పరిస్థితులు ఉన్నాయి.

సగానికిసగమే విత్తన నిల్వలు

కళ్యాణదుర్గం డివిజన్ పరిధిలోని ఆరు మండలాలకు 15100 క్వింటాళ్లు సబ్సిడీ వేరుశనగను ప్రభుత్వం కేటాయించింది. ఇప్పటి వరకు ఆర్‌బికె కేంద్రాలకు కేవలం 7100 క్వింటాళ్లు మాత్రమే చేరాయి. వీటిని రైతులకు పంపిణీ చేసేందుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మొదలు పెట్టారు. నిల్వ ఉన్న విత్తనం రైతులకు అందించాక మిగిలిన విత్తనాన్ని కూడా దిగుమతి చేసుకునేందుకు వ్యవసాయ యంత్రాంగం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

మండలం	విత్తనం కేటాయింపులు (క్వింటాళ్లలో)	అందిన నిల్వ (క్వింటాళ్లలో)
కళ్యాణదుర్గం	2800	1300
కంబదూరు	2700	1000
కుందుర్పి	2600	1600
శెట్టూరు	2800	1300
బ్రహ్మసముద్రం	2900	1400
బెళుగుప్ప	1300	500
మొత్తం	15100	7100

30 శాతంమే రిజిస్ట్రేషన్

వ్యవసాయ డివిజన్ పరిధిలో ఆరు మండలాల్లో నేటికి 30 శాతం మంది రైతులు మాత్రమే విత్తన రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈలెక్కనా చూస్తే ఇంత వరకు 5500మంది దాకా రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు అంచనా. కేటాయింపుల విత్తనానికి అనుగుణంగా సరాసరి లెక్కగడితే 15100 క్వింటాళ్లను సుమారు 18వేల మంది రైతులకు 90 కేజీల వంతున పంపిణీ చేయవచ్చునని వ్యవసాయశాఖ ప్రాథమిక అంచనా. ఇప్పటి వరకు 4500 క్వింటాళ్లు మాత్రమే పంపిణీ జరిగింది. అందులోనూ అత్యధికంగా కుందుర్పి మండలంలో పంపిణీ జరిగింది. నత్తనడకన రిజిస్ట్రేషన్ జరుగుతుండడంతో ఏమేరకు సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలను రైతులు తీసుకుంటారో వేచిచాడాల్సిందే.

ఆర్‌బికెలో నిల్వ చేసిన సబ్సిడీ విత్తనం

విత్తన పంపిణీ చేస్తున్నాం

డివిజన్‌లో సబ్సిడీ వేరుశనగ విత్తన పంపిణీ జరుగుతోంది. ఇప్పటికే అన్ని ఆర్‌బీకేల్లో ఏర్పాట్లను పూర్తి చేశాం. రైతులు రిజిస్ట్రేషన్ చేయించు కోవడంలోనే ఆలస్యం జరుగుతోంది. వర్షాలు సకాలంలో వస్తున్న నేపథ్యంలో రైతులు సబ్సిడీ విత్తనాన్ని సద్వినియోగం చేసుకుని సాగు చేసుకోవడం మంచిది.

యల్లప్ప, ఏడీఏ

పెట్టుబడి ఎక్కువ

వేరుశనగ విత్తడానికి పెట్టుబడి ఎక్కువ అవుతోంది. దీంతో కంది విత్తాలనుకున్నా. వేరుశనగ విత్తనాలు కొనడానికి ఆర్థిక ఇబ్బందులున్నాయి. విత్తనకాయలకూ అప్పు చేయాలి. కంది సాగు చేస్తే పెట్టుబడి భారం తగ్గుతుందని ఆ పంట సాగు చేసేందుకు సిద్ధం అయ్యాను.

రైతు గురు శాంతప్ప, పొబ్బర్లపల్లి, గ్రామం.

35 వేల ఎకరాలకు ఎసరు..!

రెన్యూవబుల్ ఎనర్జీ పేరుతో పరిశ్రమలకు భూమి

8796 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి అనుమతులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

గడిచిన ఏడాదిలో పరిశ్రమల రావడం సంగతి ఏమోగాని రైతుల నుంచి భూములను తీసుకునేందుకు మాత్రం కసరత్తు పెద్దఎత్తున ఆరంభమైంది. రెన్యూవబుల్ ఎనర్జీ పేరుతో పెద్దఎత్తున అనుమతులు జిల్లాకు కేటాయించారు. ఈ ఏడాది కాలంలో చూస్తే విండ్, సోలార్ ఎనర్జీ కోసం అనుమతులిచ్చినవి 8796 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి అనుమతులు లభించాయి. ఒక మెగావాట్‌కు సగటున నాలుగు నుంచి ఐదు ఎకరాల భూమి అవసరం అవుతుంది. ఈ లెక్కన అనంతపురం జిల్లాలో ఇప్పటి వరకు అనుమతి చ్చిన వరకు చూసుకుంటే 35 వేల ఎకరాల వరకు భూమిని వీటి కోసం సేకరించనున్నారు. ఇక అంతకు మునుపు అంటే 2024కు ముందు వైసిపి ప్రభుత్వ హయాంలో కూడా పెద్దఎత్తున సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు అనుమతి ఇచ్చారు. ఇవి కూడా కలిపితే సుమారు 50 వేల ఎకరాలకుపైగా భూములను రైతుల నుంచి సేకరించారు.

వీటి వలన ఉపాధి ఎంత.?

వీటి వల్ల ఉపాధి ఎంత మేరకు లభించనుందన్నది ప్రశ్నార్థకంగానే ఉంది. విండ్, సోలార్ ఏర్పాటు చేసే సమయంలో కొంత మందికి ఉపాధి లభించే అవకాశాలుంటాయి. ఒక్కసారిగా ప్యానల్స్, విండ్ ఏర్పాటైన తరువాత పెద్దగా పనిచేయడానికి అవకాశం ఉండదు. భూములు మాత్రం లీజు పద్ధతిలో రైతుల నుంచి సేకరించేందుకు సిద్ధమయ్యారు. ఏడాదికి రూ.31 వేలు లీజు ఇచ్చి భూములు తీసుకోనున్నారు.

ఏడాది కాలంలో అనుమతులు లభించిన రెన్యూవబుల్ ఎనర్జీ పరిశ్రమలు

పరిశ్రమ	మెగావాట్లు
ఎకోరాన్	300.30
బండాడా	2000
ఎపి ఎన్‌జిఇఎల్	4000
ఎకోరాన్	201.30
సెయిల్	300
టాటా పవర్	400
అనంతపురం రెన్యూవబుల్	178
ఆస్పిరి రెన్యూవబుల్	118
రెన్యూవబుల్ విక్రాంత్	546 ఎసి
	--753 డిసి

ఇతర పరిశ్రమలు

- ఆజాద్ ఇండియా మొబిలిటి
- పెట్రో సిలికాన్
- మీడియా మ్యాట్రిక్స్ వరల్డ్ వైడ్ లిమిటెడ్
- కళ్యాణి స్ట్రాటజీస్ లిమిటెడ్

ఇతర పరిశ్రమలకు వచ్చినవి

రెన్యూవబుల్ ఎనర్జీ కాకుండా ఇతర పరిశ్రమలు వచ్చినవి చూస్తే ఆజాద్ ఇండియా మొబిలిటి, పెట్రో సిలికాన్, మీడియా మ్యాట్రిక్స్ వరల్డ్ వైడ్ లిమిటెడ్, భారత్ ఫోర్జు లిమిటెడ్ అనుబంధ సంస్థ కళ్యాణి స్ట్రాటజీస్ లిమిటెడ్‌కు ప్రభుత్వం అనుమలిచ్చింది. ఇవి ఇంకా అనుమతుల దశలోనే ఉన్నాయి. ఎప్పుడు కార్యరూపం దాలుస్తుందో చూడాల్సి ఉంది.

ఒకే కుటుంబంలో నలుగురికి 'తల్లికి వందనం'

ప్రజాశక్తి-రొద్దం

నలుగురు పిల్లలతో నాగమణి, అంజనప్ప దంపతులు

ఎన్‌డిఎ కూటమి ఎన్నికల సమయంలో ప్రకటించిన మేరకు సూపర్‌సిక్స్‌లో భాగంగా శుక్రవారం విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో 'తల్లికి వందనం' నగదు జమ చేసింది. ఈ క్రమంలో మండల కేంద్రమైన రొద్దంలో ఒకే కుటుం బంలో నలుగురు విద్యార్థులకు తల్లికి వందనం నగదు వారి తల్లి బ్యాంకు ఖాతాలో జమ అయింది. వివరాలు.. రొద్దం గ్రామానికి చెందిన దళిత నాగమణి, అంజనప్ప దంపతులు కూలి పనులకు వెళ్లి కుటుంబాన్ని పోషించుకునే వారు. వీరికి నలుగురు కుమార్తెలు సంతానం కాగా స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నారు. దీంతో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం కింత ఈ నలుగురు అర్హత పొందారు. దీంతో వీరి తల్లి నాగమణి బ్యాంకు ఖాతాలో శుక్రవారం రూ. 52వేలు జమ అయింది. దీంతో విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. వారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మధ్యాహ్న భోజనం నాణ్యతగా అందించాలి

ప్రజాశక్తి-పెనుకొండ

విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యతగా అందించాలని ఇన్‌ఛార్జి డిఎల్‌డిఒ, ఎంపిడిఒ నరేష్‌కృష్ణ ఆదేశించారు. మండలంలోని శెట్టిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. మధ్యాహ్నం విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తోందని, మెనూ ప్రకారం కచ్చితంగా విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. ముఖ్యంగా కూరల్లో నాణ్యత పాటించాలని నిర్వాహకులను హెచ్చరించారు. దినుసులు, కూరగాయల, నూనె, తదితర వాటిలో ప్రభుత్వం నిర్ధారించిన నాణ్యత కచ్చితంగా పాటించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజూ భోజనాన్ని కచ్చితంగా పర్యవేక్షించాలన్నారు.

సిల్క్ కాలనీ అభివృద్ధికి ప్రత్యేకచర్యలు

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని సిల్క్ కాలనీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ డీఈ రమేష్‌కుమార్ తెలిపారు. వార్డు పర్యటనలో భాగంగా శుక్రవారం ఆయన సిల్క్ కాలనీలో పర్యటించి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిల్క్ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా రహదారులు, మురికి కాలువల నిర్మాణాలు చేపడతామని, అవసరమైన ప్రాంతాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకష్ణ ఆధ్వర్యంలో త్వరలో విడుదల కానున్న రూ. 92 కోట్లతో సిల్క్ కాలనీలో కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ప్రజలు కూడా వార్డు అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఆయన వెంట టిడిపి నాయకులు షేక్ ఇలియాజ్, ఆదిల్, సిల్క్ బాబు, హైదర్‌వలి, సచివాలయ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

చెత్తను చూపించి శానిటేషన్ సెక్రటరీపై ప్రశ్నిస్తున్న మున్సిపల్ చైర్మన్ రమేష్

పేరూరు డ్యాంకు నీరిచ్చే పనులు మొదలు పెట్టండి

జలవనరుల శాఖ మంత్రికి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రాప్తాడు నియోజకవర్గంలో కీలకంగా ఉన్న అప్పర్ పెన్నార్ (పేరూరు) ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు అందించే పనులు ప్రారంభించాలని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రితో ఎమ్మెల్యే శుక్రవారం నాడు మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలను మంత్రి దష్టికి తీసుకెళ్లారు. అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ (పేరూరు) పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఇందు కోసం పెండింగ్‌లో ఉన్న భూసేకరణ మొదలు పెట్టాలన్నారు. గతంలో భూములిచ్చిన రైతులకు పరిహారం మంజూరు చేయాలన్నారు. హంద్రీనీవా కాలువ పరిధిలో 1.10లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయం మేరకు డిస్ట్రిబ్యూటరీలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకోసం రూ.17కోట్లతో తయారుచేసిన అంచనాలకు అనుమతులు ఇవ్వాలని కోరారు. పండమేరు వాగుపై రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి రూ.4.90కోట్లు నిధులు మంజూరు చేయాలన్నారు. గత ఏడాది భారీ వర్షాలకు తెగిపోయిన కనగానపల్లి సాగునీటి చెరువు మరమ్మతుకు నిధులు ఇవ్వాలన్నారు. నడిమివంకకు రక్షణ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు గురించి చర్చించారు. వీటిపై మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించారు.

మంత్రితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీత

7న ఎంఆర్‌పిఎస్ జెండాను ఎగురవేయండి

ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రుద్ర పోగు సురేష్

ప్రజాశక్తి-పెనుకొండ

జులై 7వ తేదీ ప్రతి గ్రామంలో ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రుద్ర పోగు సురేష్ పిలుపునిచ్చారు. పట్టణంలోని రోడ్లు భవనాలు శాఖ అతిథి గృహంలో శుక్రవారం నియోజకవర్గంలోని 5 మండలాల ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సురేష్ మాట్లాడుతూ జులై 7వ తేదీ ప్రతి గ్రామంలో ఎంఆర్‌పిఎస్ జెండాను ఆవిష్కరించాలని కోరారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రతి పల్లెలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలు, అనుబంధ సంఘాల కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో చనిపోయిన వారికి సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులు, పెద్దన్న, హంటర్ ప్రసాద్, పోతలయ్య, సూర్యనారాయణ, రాజు, బైలంజి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

విత్తన వేరుశనగ పంపిణీ

రొద్దం : రొద్దంలోని సచివాలయం-2 పరిధిలో ఉన్న రైతులకు శుక్రవారం రైతు సేవా కేంద్రం ముందు టిడిపి మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ ఆధ్వర్యంలో విత్తన వేరుశనగ పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాయితీతో అందిస్తున్న విత్తన వేరుశనగను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. కార్యక్రమంలో సుబ్బరత్నమ్మ, సత్యశేఖర్, కిష్టప్ప, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు లక్ష్మీనారాయణ, సురేష్, రైతు ఏవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

విత్తన వేరుశనగ పంపిణీ చేస్తున్న సుబ్బరత్నమ్మ, టిడిపి నాయకులు

పెనుకొండ నుంచి తిరువన్నామలైకు ప్రత్యేక బస్సు

ప్రజాశక్తి-పెనుకొండ

పెనుకొండ నుంచి అరుణాచలం(తిరువన్నామలై)కు ఎపిఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసిందని డిపో మేనేజర్ రంగ భాష్యం శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అరుణాచలం వెళ్లే భక్తుల సౌకర్యార్థం సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేశామన్నారు. అరుణాచలంలో గిరి ప్రదక్షిణ అనంతరం దర్శనం కల్పించి అదే రోజు బస్సు తిరుగు ప్రయాణం అవుతుందన్నారు. రానుపోను ఛార్జీ పెద్దలకు రూ. 1,350, పిల్లలకు రూ. 680 అన్నారు. అరుణాచలం వెళ్లే భక్తులు 99592 29965, 73828 60469, 93989 38506, 80086 40470 నెంబర్లను సంప్రదించి సీటు రిజర్వేషన్ చేసుకోవాలని సూచించారు.

అంగన్వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి-మడకశిర రూరల్

సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఒ నాగమల్లేశ్వరి

అంగన్వాడీ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకుని 1వ తరగతికి వెళ్లే విద్యార్థులకు శుక్రవారం మడకశిర సిడిపిఒ నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో పలు అంగన్వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. మండలంలోని కదిరేపల్లి పంచాయతీకి చెందిన గుర్రపుకొండ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించిన గ్రాడ్యుయషన్ డేకు సిడిపిఒ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి, ఉపాధ్యాయులు మధుసూదన్, ఎఎన్ఎం సుమిత్ర, అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకులు శ్రీదేవి, అంగన్వాడీ కార్యకర్తలు తిమ్మక్క, సునీత, అంజమ్మ, ప్రభావతి, చంద్రకళ పాల్గొన్నారు.

టిడిపి నేత మృతికి సంతాపం

ప్రజాశక్తి-మడకశిర

రొళ్ల మండలంలోని బందరేపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు ఉగ్రప్ప శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలిసిన వెంటనే టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆ గ్రామం వెళ్లి ఉగ్రప్ప మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ, నేను అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట పార్టీ మండల కన్వీనర్ దాసిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, కార్యదర్శి ఈరన్న, నాయకులు మారుతిప్రసాద్, సిద్ధగంగప్ప, ఉగ్రగౌడ్, నారాయణప్ప, రవికుమార్ ఉన్నారు.

ప్రజలకు నాణ్యమైన సేవలందిస్తాం

మున్సిపల్ నూతన కమిషనర్ మల్లికార్జున

ప్రజాశక్తి-హిందూపురం

మాట్లాడుతున్న కమిషనర్ మల్లికార్జున

హిందూపురం పురపాలక సంఘం నూతన కమిషనర్‌గా మల్లికార్జున శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న వి.మల్లికార్జున బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న కమిషనర్ సంఘం శ్రీనివాసులును ఇటీవలే మున్సిపల్ ఉన్నతాధికారులు మాతృశాఖకు బదిలీ చేశారు. నూతన కమిషనర్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మున్సిపల్ చైర్మన్ డి.ఇ.రమేష్‌కుమార్, పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం నూతన కమిషనర్‌కు ఆయన ఛాంబర్‌లో మున్సిపల్ ఎంఈ దస్తగిరి, డిఈ వాణి, ఎఈ జనర్దాన్‌తో పాటు ఎసిపి చంద్రమ్మ, మెప్మా డిఎంసి గంగులయ్య, మేనేజర్ సుధాకర్, ఆర్ఓ విజయభారతి, ఆర్ఐలు రామాంజనేయులు, షావలి, జకీవుల్లా, ఇతర విభాగాల అధికారులు, మున్సిపల్ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన ఆయా విభాగాల అధికారులతో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ గతంలో ఇక్కడ పని చేసిన అనుభవం ఉందని, ఎమ్మెల్యే సహకారంతో మున్సిపల్ చైర్మన్, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ ఉద్యోగులను సమన్వయం చేసుకొని పట్టణ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు కూడా హిందూపురం పట్టణ అభివృద్ధికి సహకరించాలని నూతన కమిషనర్ మల్లికార్జున కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-పెనుకొండ

అత్యవసర మరమ్మతుల కారణంగా శనివారం పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ నారాయణస్వామి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతినెలా రెండో శనివారం విద్యుత్ లైన్ల మరమ్మతులు చేపడుతామన్నారు. అందులో భాగంగా ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 01:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

లేపాక్షి : మండలంలోని శిరివరం 33/11 కెవి సబ్ స్టేషన్ ఫీడర్ లైన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వెంకటేశులు తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ పరిధిలోని శిరివరం, కోడిపల్లి, తిరుమలదేవరపల్లి, గోపిందేవరపల్లి, గౌరీగానిపల్లి, విభూదిపల్లి, మనేపల్లి, నాగేపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఆపేస్తామని ప్రజలు గమనించాలని ఏఈ కోరారు.

రక్తదానం సామాజిక బాధ్యత

ప్రజాశక్తి-హిందూపురం

రక్తదానం చేయడాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తించాలని మున్సిపల్ చైర్మన్ డీఈ రమేష్‌కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, ప్రభుత్వాసుపత్రుల జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ తిప్పేనాయక్ పేర్కొన్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని ముఖ్యఅతిథులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రతి ఒక్కరూ చేయాల్సిన సామాజిక బాధ్యత అన్నారు. రక్తం సరైన సమయంలో అందక పోవడం వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రక్త దానంపై ఎప్పటికప్పుడు ప్రభుత్వాలు కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాయన్నారు. రక్త దానం చేయడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని, బలహీనంగా మారతారనే అపోహలు మాత్రమే అన్నారు. వాస్తవానికి రక్తదానం చేయడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. ఆడ మగ తేడా లేకుండా ఆరోగ్యంగా ఉన్నవారందరూ రక్తదానం చేయవచ్చన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారందరికీ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లింగన్న, ఎంపిడిఒ సరస్వతి, డాక్టర్ చరణ్‌కుమార్, డిప్యూటీ తహశీల్దార్ మైనుద్దీన్, రిటైర్డ్ ఆర్‌డిఒ విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో రక్తదానం చేస్తున్న యువకులు

ఎస్‌బిఐ ఆధ్వర్యంలో..

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బిఐ) 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో పట్టణంలోని స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో దాదాపు 45 మందికి పైగా రక్తదానం చేసినట్లు స్టేట్ బ్యాంక్ అధికారులు తెలిపారు. రక్తదానం చేసిన వారికి స్టేట్ బ్యాంకు వారి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ నరేష్, బ్యాంకు సిబ్బంది శ్రీవాణి, బాలకృష్ణ, సుబానీ, రమేష్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

కాటేస్తున్న కాలుష్యం

అభివృద్ధి పేరుతో బంగారాన్ని పండించే పంట పొలాలను భూసేకరణ పేరుతో రైతుల నుంచి లాక్కొని బడా పారిశ్రామిక వేత్తలకు. రాజకీయ అండదండలు ఉన్నా వారికి అప్పగిస్తున్నారు. అటు భూమి లేక, ఇటు ఉపాధి లేక హిందూపురం రూరల్ మండలం తుమకుంట, గోళ్లాపురం పారిశ్రామిక వాడ అభివృద్ధికి భూములు ఇచ్చిన రైతులు వలస వెళ్లాల్సి దుస్థితి నెలకొంది. పారిశ్రామిక వాడలో ఉన్న రసాయనక పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలను పారిశ్రామిక వాడలోనే గుంతలు తీసి పడేస్తున్నారు. ఈ వ్యర్థాలు భూమిలో కలిసి పోయి జల కాలుష్యం అవుతోంది. ఇది చాలదన్నట్టు అ పరిశ్రమలు చిమ్మే విషవాయువుతో గాలి కాలుష్యం అవుతోంది. ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలు విష వాయువును పీల్చి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం తుమకుంట, గోళ్లాపురం పారిశ్రామిక వాడతోపాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాలు కాలుష్యపు కోరల్లో చిక్కి విలవిలలాడుతున్నాయి. ఈ ప్రాంత ప్రజలు కాలుష్యం దెబ్బతో అల్లాడిపోతున్నారు. పంటలు సైతం దెబ్బతింటున్నాయి. ఇక్కడి పరిశ్రమల నుంచి వచ్చే పొగలు మేఘాలను తలపిస్తాయి. ఈ ప్రాంతంలో వాహనాలు నడుపడానికి ఇబ్బంది కరంగా ఉంటుంది. పారిశ్రామిక వాడ సమీపంలో నివసించే గ్రామాల ప్రజలు శ్వాసకోశ, చర్మవ్యాధులతో అల్లాడిపోతున్నారు. ఇక రసాయనక పరిశ్రమలకు చెందిన వ్యర్థాలు భూముల్లోకి యథేచ్ఛగా వదిలేస్తున్నారు. దీంతో భూ గర్భజలాలు సైతం కలుషితమవుతున్నాయి. ఈ ప్రాంత ప్రజలకు పారిశ్రామిక వాడ శాపంగా మారింది. వారి జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. వృద్దులు చిన్న పిల్లలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. ఈ ప్రాంతంలో పంటల దిగుబడి పూర్తిగా తగ్గిపోయింది. కేవలం రైతన్నలు మొక్కజొన్న పంటలను మాత్రమే సాగుచేస్తున్నారు. ఇందులో సైతం దిగుబడి తక్కువగా వస్తోంది. ప్రమాదక వ్యర్థ పదార్థాలను బయటకు వదులుతుండటంతో గ్రామీణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 50 సంవత్సరాలు దాటిన వారికి కంటిచూపు మందగిస్తుంది. పరిశ్రమల కారణంగా గ్రామాల్లో వ్యవసాయం, పాడిపరిశ్రమ దెబ్బతింది. స్థానికులకు ఇటు పరిశ్రమల్లో ఉపాధి లభించిక అటు తమకు వున్న భూముల్లో పంటలు పండక నిరాశ్రయులు అవుతున్నారు. ముఖ్యంగా కెమికల్ పరిశ్రమలు, స్టీల్ పరిశ్రమలు వెదజల్లే పొగ, దుర్వాసనకు పారిశ్రామిక వాడ పరిధిలోని గోళ్లాపురం, గుడ్డంపల్లి, దేవరపల్లి తదితర గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. దీంతో పాటు రసాయన పరిశ్రమలను నుంచి వచ్చే వ్యర్థలను బయటకు తరలించ కుండా పారిశ్రామిక వాడలోనే గుంతలు తీసి అందులో పడేస్తున్నారు. దీంతో పాటు రైల్వే ట్రాక్ పక్కన సైతం వేస్తున్నారు. ఈ వ్యర్థాల వేడి వల్ల భూమి కంపించి రైల్వే ట్రాక్ ఏ క్షణంలో నైనా ట్రాక్ పక్కకు వాలే ప్రమాదం ఉంది.ఇదే జరిగితే పెద్ద ప్రమాదం సంభవించే అవకాశాలు లేక పోలేదు. వీటితో పాటు వ్యర్థల వల్ల అక్కడ ఉన్నా చెట్లు ఎండి పోవడంతో పాటు భరించలేని దుర్వాసన ఉంది.

రసాయన వ్యర్థాలతో కూడిన నీటి గుంత

రోగాల బారిన ప్రజలు
విషవాయువులతో దెబ్బతింటున్న పంటలు
పట్టించుకోని కాలుష్య నియంత్రణ శాఖ అధికారులు

భూమిపైనే రసాయన వ్యర్థాలు

తూమకుంట,గోళ్లాపురం పారిశ్రామిక వాడలో ఏర్పాటు చేసిన ఉక్కు. రసాయన పరిశ్రమల నుంచి వెలువడే విషవాయువును పీల్చే ప్రజలకు మరో బహుమానంగా పరిశ్రమల నుంచి వచ్చిన వ్యర్థాలను చుట్టు పక్కల పారివేయడం. దీని వల్ల భూమి సైతం కాలుష్యం అవుతోంది. పారిశ్రామిక వాడలో 8 రసాయన, 22 వరకు స్టీల్ పరిశ్రమలున్నాయి. వీటి నుంచి వచ్చే వ్యర్థాలు భూమిలోపల సుమారు 50 అడుగుల లోపలకు వేసి పూడ్చాలి. అయితే కొందరు ప్రజాప్రతినిధులే ఏజెంట్లుగా మారి పరిశ్రమల నుంచి వచ్చిన వ్యర్థాన్ని ప్రత్యేక ట్యాంకర్లు ఏర్పాటు చేసి జన నివాసం లేని ప్రాంతాల్లో వేస్తున్నారు. ఆ చుట్టుపక్కల ఒక పిచ్చిమొక్క కుడా మొలవదు. ఆ వాసనను కూడా ఎవరూ భరించలేరు. ఇది చాలదన్నట్లు రసాయన పరిశ్రమల నిర్వాహకులు వారి పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలను చిన్న కాలువలు చేసి బయటకు వదలడంతో ఆ కాలువల ద్వారా రసాయన నీరు మురుగు నీటిలో కలిసి నిలచి పోవడంతో తూమ కుంట గ్రామంలో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. ఈ నీరు భూమిలో ఇంకి బోరు బావుల నుంచి వచ్చే నీరు కలుషితంగా మారుతోంది. ఈ నీరు తాగి గతంలో మేకలు, గొర్రెలు కూడ మృత్యువాత పడ్డాయి. అయినప్పటికి కాలుష్య నియంత్రణ, రెవిన్యూ ఇతర శాఖల అధికారులు తమ మొద్దు నిద్ర వీడడం లేదు.

నిబంధనలు ఇవే.....

రసాయన, స్టీల్ పరిశ్రమల యాజమాన్యాలుకాలుష్య నియంత్రణ మండలి సూచనల మేరకు వారి పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలను తమ పరిశ్రమ ప్రాంగణంలో నిలువ చేసి శుద్ధి చేయాలి. ఘన వ్యర్థాలను నిలువ చేసి జనసంచారం లేని, నివాసాలకు దూరంగా ఉన్న ప్రాంతంలో సుమారు 50 అడుగుల లోతు గుంత తీసి వ్యర్థాలను అందులో వేసి మట్టి వేసి పూడ్చాల్సి ఉంది. లేని పక్షంలో ఈ వ్యర్థాలను కాలుష్య నియంత్రణ నిబంధనల ప్రకారం రీసైక్లింగ్ చేయడానికి విశాఖపట్నం లేదా నాయుడుపేట పంపించాలి. అందుకు అత్యధికంగా ఖర్చవుతుంది. అందువల్ల ఈ యాజమాన్యాలు ఇలా వ్యవహరిస్తున్నాయి.కాలుష్య మండలి నిబంధనలు పాటించడం వల్ల అధిక ఖర్చులు వస్తాయని భావించి పరిశ్రమ నిర్వాహకులు అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ నాయకులకు వ్యర్థాలను తరలించే కాంట్రాక్టు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు.

చర్యలు శున్యం

తూమకుంట, గోళ్ల పురం పారిశ్రామిక వాడలో ఉన్న పరిశ్రమల వల్ల పర్యావరణం దెబ్బ తిని కాలుష్యం ఏర్పడింది. దీంతో పారిశ్రామిక వాడ చుట్టు పక్కల ఉన్న గ్రామాలు కాలుష్య కోరల్లో చిక్కుకుని కొట్టుమిట్టాడుతున్నాయి. రసాయన పరిశ్రమ నిర్వాహకులు వారి పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలను పారిశ్రామిక వాడలో భూమిలో గుంతలు తీసి వదలుతున్నారు. ఈ విషయంపై కాలుష్య నియంత్రణ శాఖ అధికారులకు గతంలో ఫిర్యాదు చేస్తే వారు వచ్చి పరిశీలన చేసి వెళ్లారు. అయితే ఇంత వరకు చర్యలు మాత్రం తీసుకోలేదు. ఈ పరిశ్రమలు చిమ్మే విషవాయువుకు చుట్టు పక్కల ఉన్న గ్రామాల ప్రజలు వింత వ్యాధుల బారిన పడుతున్నారు. పరిశ్రల స్థాపన సమయంలో ప్రజాభిప్రాయ సేకరణ సమయంలో అధికారులకు విన్నవించినప్పటికి చర్యలు చేపట్టక పోవడంపై అన్యాయం.

రవికుమార్,
తూమకుంట పారిశ్రామిక వాడ యూనియన్ అధ్యక్షులు

భూమి తగాదా కేసులో ఐదుగురు అరెస్టు

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

భూమి తగాదా విషయంలో గొడవకు దిగి దాడి చేసిన నిందితులు ఐదుగురిని అరెస్టు చేసినట్లుకొత్తచెరువు సిఐ మారుతి శంకర్ తెలిపారు. శుక్రవారం పుట్టపర్తి డిఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల అరెస్టు వివరాలను సిఐ వెల్లడించారు. కొత్తచెరువుకు చెందిన దాల్ మిల్లు సూరి అతడి భార్య మహాలక్ష్మి ఇరువురు కలిసి అనంతపురానికి చెందిన తిరుమల శెట్టి సుశీలమ్మకు కొత్తచెరువు పట్టణం ధర్మవరం రోడ్డులో గల సర్వే నెంబరు 446 లో 7.55 ఎకరముల భూమిని ఐదేళ్ల క్రితం విక్రయించారన్నారు. వారం రోజుల క్రితం ఆ స్థలంలో వేసిన కంచెను తొలగించమని సూరిని సుశీలమ్మ ఆమె కుమారుడు సాగర్ రెడ్డి అడగగా అతను ఒప్పుకోకుండా గొడవ దిగాడన్నారు. కూలీలతో పాటు స్థలంలోకి వెళ్ళగా సూరి అనుచరులు మారుణాయుధాలైన ఇనప రాడ్లు, కర్రలు, రాళ్లతో మూకుమ్మడిగా దాడికి పాల్పడ్డారన్నారు. ఈ గొడవలో సుశీలమ్మ కొడుకు సాగర్ రెడ్డి పైన, ఇద్దరు డ్రైవర్లపైనా, ఐదుగురు కూలీలపైనా దాడి చేశారన్నారు. ఈ దాడిలో 9 మందికి బలమైన రక్త గాయాలు తగిలాయన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని శుక్రవారం కొత్తచెరువు మార్కెట్ దగ్గర ఐదుగురు నిందితులు వెల్డర్ ఆంజనేయులు, చిన్నగోడు కుళ్లాయప్ప, వలపి పెద్దన్న, బండ్ల ఆదినారాయణ, మహేష్‌ను అరెస్టు చేశామన్నారు. ఈ కేసులో మిగిలిన వారిని త్వరలోనే అరెస్టు చేస్తామని సిఐ వివరించారు.

వీధి కుక్కల దాడిలో ఆవుదూడ మృతి

ప్రజాశక్తి-గుడిబండ

మండలంలోని మోరుబాగల్ గ్రామానికి చెందిన పాడిరైతు మంజునాథ్‌కు చెందిన ఆవుదూడ శుక్రవారం వీధి కుక్కల దాడిలో మృతి చెందింది. బాధితుడు మంజునాథ్ తెలిపిన వివరాలు.. మంజునాథ్ మోరుబాగల్ గ్రామ సమీపంలోని రంగప్పకు చెందిన వక్కతోటలోకి ఆవు దూడను మేపడానికి వెళ్లగా అక్కడ ఉన్న ఊర కుక్కలు మూకుమ్మడిగా ఆవుదూడపై దాడి చేసి చంపేశాయని తెలిపారు. కుక్కల దాడిని నివారించడానికి ఎంత ప్రయత్నించినా కుక్కలు ఏమాత్రం వదలకుండా ఆవుదూడను చంపేసినట్లు తెలిపారు. దీంతో సుమారు రూ. 10 వేల నుంచి రూ. 15 వేల వరకూ నష్టం వాటిల్లిందని తెలిపాడు.

గుప్తనిధుల కోసం తవ్వకాలు

ప్రజాశక్తి-పావగడ

తాలూకాలోని దొడ్డజలోడు గ్రామ శివారులో వెలసిన శ్రీవేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టారని గ్రామస్తులు పేర్కొన్నారు. గుప్తనిధుల వేటగాళ్ల గతంలో కూడా ఈ ఆలయంలోని విగ్రహాలు, గోపురం ధ్వంసం చేయడంతో గ్రామస్తులు ఆలయానికి తాళాలు వేశారు. దీంతో ఆలయం శిథిలావస్థకు చేరడంతో ఇటువైపు ఎవరూ రాకపోవడంతో దుండగులు బండను తొలగించి ఆలయం లోపల సొరంగం తవ్వేందుకు ప్రయత్నించారు. అయితు రాళ్లు రావడంతో సొరంగం తవ్వే ప్రయత్నాన్ని సగంలోనే ఆపేసి పారిపోయారు. ఇకనైనా అధికారులు స్పందించి పురాతన ఆలయాలను కాపాడేందుకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు.

అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండండి

ప్రజాశక్తి - కొత్తచెరువు రూరల్

గ్రామాల్లో నివసించే ప్రజలు పార్టీలకు అతీతంగా ఐకమత్యంతో ఉండాలని, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కొత్తచెరువు అప్‌గ్రేడ్ సిఐ మారుతి శంకర్, తెలిపారు. గురువారం రాత్రి మండల పరిధిలోనే తిప్పా బట్టపల్లి గ్రామంలో ఆయన పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి కక్షలకు దూరంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ పరీక్ష ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - కొత్తచెరువు

సార్వత్రిక విద్యాపీటం పదవ తరగతి. ఇంటర్మీడియట్. పరీక్ష ఫలితాలు శుక్రవారం విడుదల అయ్యాయని డీఈవో కిష్టప్ప, తెలిపారు. పదవ తరగతిలో 372 మంది హాజరు కాగా 243 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఇంటర్మీడియట్‌లో 774 మంది పరీక్షలు రాయగా 572 మంది ఉత్తీర్ణులు అయ్యారని చెప్పారు.

మహిళలకు చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి కొత్తచెరువు రూరల్

మండల కేంద్రంలో టింబక్టివ్ కలెక్టివ్ ఆర్థిక సహకారంతో మహా శక్తి సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత న్యాయ సలహాలు, చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆదిశక్తి సొసైటీ అధ్యక్షురాలైన అశ్వర్థమ్మ ,కొత్త చెరువు మండల సోసైటీ సీఈవో జ్ఞానేశ్వరి ఆధ్వర్యంలో గ్రామంతో మహిళలకు ఉచిత న్యాయ సలహాలు చట్టాలపైన అవగాహన కల్పించారు ఈ సందర్భంగా తాగుడు, బాల్యవివాహాల పైన నాటిక రూపంలో మహిళలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాశక్తి నుంచి అసోసియేట్ రవళి. చెన్నెకొత్తపల్లి మండలం ఆదిశక్తి సొసైటీ సీఈవో కవిత సొసైటీ పాలకవర్గం కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - బుక్కపట్నం

మండల కేంద్రంలోని స్థానిక మంజునాథ కాలనీ నందు ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలికల వసతిగృహం ప్రారంభించినట్లు వసతి గృహ సంక్షేమ అధికారి లలితమ్మ తెలిపారు. మూడవ తరగతి నుంచి పదో తరగతి వరకు బాలికలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వసతిగృహంలో రుచికరమైన భోజనంతోపాటు ఆహ్లాదకరమైన వాతావరణం ఉందన్నారు. 2025 - 26 విద్యా సంవత్సరానికి ఆసక్తి గల బాలికల దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

సంక్షోభంలోనూ సంక్షేమానికి పెద్దపీట

ప్రజాశక్తి - తనకల్లు

కూటమి ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేసిందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. తల్లికి వందనం పేరుతో విద్యార్థుల తల్లుల ఖాతాలో డబ్బులు వేసిన సందర్భంగా టిడిపి స్థానిక నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చాకివేల శిరీష, లబ్ధిదారులు ప్రియాంక అంజలి వనజ జానకి నాజియా మస్తాన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించండి

ప్రజాశక్తి - బత్తలపల్లి

విద్యార్థుల తల్లిదండ్రులు బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించాలని ఎంఇఒ సుధాకర్ నాయక్, మాజీ మండల కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని అప్పరాచెరువు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. పాఠశాలలోని మొత్తం 67 మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి భర్త సత్యనారాయణరెడ్డి,స్కూల్ కమిటీ చైర్మన్ గోపాల్,ఎకిల గురుప్రసాద్,ముసుగు రామచంద్ర,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గైర్హాజరైన అధికారులపై చర్యలు : ఎంపీపీ

ప్రజాశక్తి గాండ్లపెంట

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంపీపీ జి సోమశేఖర్ రెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీపీ జి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సమావేశం అన్ని శాఖ అధికారులతో నిర్వహిస్తే గ్రామాలలో ప్రజలు సమస్యలు తెలుస్తాయన్నారు. అయితే ఈ సమావేశానికి బాధ్యత లేకుండా పలువురు అధికారులు గైర్హాజరు అవడం సరికాదని అన్నారు. ఈ సమావేశానికి ఎనిమిది శాఖల అధికారులు గైర్హాజరయ్యారన్నారు. వీరిపై చర్యలకు నివేదిక పంపాలని ఎంపీడీవోకు వెంకటరామిరెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ బాబురావు, ఎంఇఒ కృష్ణనాయక్‌తో పాటు ఆయా శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

ఎఒగా సతీష్‌బాబు

ప్రజాశక్తి - కొత్తచెరువు

కొత్తచెరువు మండల వ్యవసాయ అధికారిగా సతీష్ బాబు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న వ్యవసాయ అధికారి నటరాజు, బుక్కపట్నంకు బదిలీ అయ్యారు. అక్కడ పని చేస్తున్న ఆయనను ఇక్కడికి బదిలీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతులకు అందుబాటులో ఉండి సేవలందిస్తానన్నారు. అలాగే ఏఈవోగా సునీత బాధ్యతలు చేపట్టారు ఈమె బుక్కపట్నం నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు.

ఆటో డ్రైవర్ల యూనియన్ ఏర్పాటు

ప్రజాశక్తి అమడగూరు

మండల కేంద్రంలోని భగత్ సింగ్ ఆటో యూనియన్ స్టాండ్ లో శుక్రవారం నాడు సిఐటియు నాయకులు బావయ్య అధ్యక్షతన యూనియన్‌ను ఏ ర్పాటు చేశారు. సిఐటియు జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, ట్రాన్స్‌పోర్టు యూనియన్ జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప, మండల కన్వీనర్ మద్దె కేశవ ఆటో డ్రైవర్ల సభ్యుల సమక్షంలో కమిటీని ఎన్నుకున్నారు. ఆటో యూనియన్ అధ్యక్షునిగా కొలిమిరాళ్లపల్లి వేణుగోపాల్, కార్యదర్శి ఉపాధ్యక్షుడిగా రమేష్, సహాయ కార్యదర్శులుగా బావయ్య, మహేంద్ర, సుధాకర్, కోశాధికారులుగా మహబూబ్ బాషా, నాగేంద్రను ఎన్నుకున్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

మండల పరిధిలోని దర్శనిమల గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో అనంతపురంలోని కిమ్స్ సవేరా హాస్పిటల్ వైద్యులు రోగులకు వైద్య చికిత్సలను అందించి ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించినట్లు నిర్వాహకులు నిడిమామిడి విష్ణు నారాయణ తెలిపారు.

ట్రైసైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

పుట్టపర్తి మండల పరిధిలోని మామిళ్ల కుంట క్రాస్ కు చెందిన ఇరువురు నిరుపేదలకు ట్రై సైకిళ్లను ఆర్డీవో సువర్ణ చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు . పుట్టపర్తికి చెందిన కిద్మత్. ఏ. కల్క్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటిని అందజేశారు. వీటిని సత్యసాయి భక్తుల ద్వారా సేకరించినట్లు ఆయన తెలిపారు .మామిళ్ళకుంట క్రాస్ కు చెందిన కేశప్ప, జమీలకి వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సమాజ సేవకుడు అల్లా ప్రకాష్ మాధవి అలీ షాకీర్ రామాంజనేయులు గోపి నన్ను సాదిక్ ఆది తదితరులు పాల్గొన్నారు.

మృతులకు నివాళి

ప్రజాశక్తి - నల్లచెరువు

అహమ్మదాబాద్ లోని విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి వైసిపి స్థానిక నాయకులు నివాళి అర్పించారు. వైసిపి మండల కన్వీనర్ మొండెం రవి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి మృతులకు నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ కోనపల్లి రమణా రెడ్డి. సర్పంచి హెటెక్ రమణ, మైనార్టీ నాయకులు నజీర్, రాజప్ప, మంజునాథ, హరి, ఆదిమూర్తి, గోవింద్ రెడ్డి, వీరారెడ్డి, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులను మోసం చేసిన కూటమి ప్రభుత్వం : ఎస్ఎఫ్ఐ

అంబేద్కర్ సర్కిల్ లో ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

తల్లికి వందనం పథకం అమలులో నిబంధనలు పెట్టడాన్ని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో ఎస్ఎఫ్ఐ కమిటీ నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆసంఘం జిల్లా అధ్యక్షులు ఈరేష్ మాట్లాడుతు 2024 ఎన్నికలప్పుడు ప్రస్తుత విద్యా శాఖ మంత్రినారా లోకేష్ ప్రతి విద్యార్థికి ఎలాంటి నిబంధనలు లేకుండా 15వేల రూపాయలు నేరుగా తల్లి బ్యాంక్ ఖాతాలో జమచేస్తామని చెప్పారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం తల్లికి వందనం అమలు కోసం ప్రభుత్వం ప్రకటించిన నిబంధనలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని అన్నారు. అధికారులు, మంత్రుల సమావేశాల సందర్భంలో ప్రస్తావన రాని జీవో 26, 27 నిన్నటికి నిన్న గుర్తుకు రావటానికి గల కారణం ఏమిటని ప్రశ్నించారు. ఈ పథకానికి అర్హులుగా ఉన్న విద్యార్థులను అనర్హులుగా గుర్తించడానికి చేసిన కుట్రపూరిత చర్యేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో యూడైస్ డేటానే ప్రామాణికంగా విద్యార్థుల జాబితాని తయారు చేయకుండా కేవలం రాష్ట్ర వ్యాప్తంగా 67.27,164 మంది లబ్దిదారులని చెప్పి అందులో కూడా ఇచ్చేది మాత్రం 54,94,703 మందికి అంటే నిలువున విద్యార్థులు తల్లిదండ్రులను మోసం చేయడమేనని మండిపడ్డారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రాష్ట్ర విద్యాశాఖ అధికారి సమగ్రమైన విద్యార్థుల సమాచారాన్ని సేకరించి ఒకటవ తరగతి నుండి ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరబోయే విద్యార్థులకు తల్లికి వందనం 15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాఠశాల, కళాశాల అభివృద్ధి పేరుతో కోత విధించకుండా ఎన్నికల్లో చెప్పిన విధంగా ప్రతి విద్యార్థికి 15వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కన్వీనర్ అఫ్రిది, కో కన్వీనర్ అజ్మల్, నాయకులు ఉమేష్, జూబెర్ తదితరులు పాల్గొన్నారు.

అనాథలను ఆదరించాలి

ప్రజాశక్తి-హిందూపురం

అనాథ ఆశ్రమాల్లో ఆశ్రయం పొందుతున్న వారిని ప్రేమాభిమానులతో ఆదరించాలని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్ సూచించారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని మోడల్ కాలనీలో ఇటీవల ఏర్పాటుచేసిన ప్రణమ్ అనాథ వృద్ధాశ్రమంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. తల్లితండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దారని, అయితే వృద్ధాప్యంలో వారి అలనా పాలన చూడకుండా వీధులపై వదిలేయడం తగదని అన్నారు. అనాథ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులు, చిన్నారులకు ఏమైనా సమస్యలు ఉంటే లిఖితపూర్వకంగా మండల న్యాయ సేవ అధికారి సంస్థ లో ఫిర్యాదు చేస్తే నోటీసులు పంపి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా తల్లిదండ్రుల నుండి ఆస్తులు రాయించుకుని తమను నిర్లక్ష్యం చేస్తుంటే ఫిర్యాదు చేయవచ్చున్నారు. తల్లిదండ్రుల సంరక్షణ కోసం చట్టం కూడా అందుబాటులో ఉందని, పిల్లలు తల్లిదండ్రులను చూసుకోవడం బాధ్యతగా చేస్తూ చట్టం చేయడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ న్యాయవాది జి.శ్రీనివాస్ రెడ్డి, అనాథ ఆశ్రమ నిర్వాహకులు ఆదిత్య, చంద్రాయుడు, లోక అదాలత్ సిబ్బంది హేమావతి తదితరులు పాల్గొన్నారు.

విధులకు సచివాలయ అధికారుల డుమ్మా

ప్రజాశక్తి - బుక్కపట్నం

సచివాలయానికి తలుపులు వేసిన దృశ్యం

సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించకపోగా విధులకు డుమ్మా కొడుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సచివాలయ 2 సిబ్బంది సరైన సమయానికి హాజరు కాకపోగా ఉన్న కాస్త సిబ్బంది మధ్యాహ్నం 12 గంటలకే సచివాలయ ద్వారాలు మూసివేయడం గమనార్హం. దీంతో వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు సచివాలయం వద్ద వేచి చూసి వెనుతిరిగి పోయారు. తల్లికి వందనం నిధులు తమ అకౌంట్ లోకి పడ్డాయో లేదో అని తెలుసుకోవటానికి సచివాలయం వద్దకు వస్తే సచివాలయం మూసివేయడంతో వారు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి సచివాలయంలో పూర్తిస్థాయి సిబ్బంది వచ్చే విధంగా చర్యలు చేపట్టి ప్రజల ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

కళాశాల స్థాపనకు ఎవరి భూమి ఆక్రమించలేదు : మాజీమంత్రి పల్లె

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

కళాశాల స్థాపనకు ఆలమూరులో తాను ఎవరి భూమి ఆక్రమించుకోలేదని ఆ అవసరం కూడా తనకు లేదని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సక్రమంగా అన్ని హక్కులు కలిగిన మాజీ ఎంపీ సైపుల్లా కుటుంబం నుంచి తాను భూములు కొన్నానే తప్ప ఎస్సీ, ఎస్టీ, బీసీల భూములు తాను ఆక్రమించానని కొందరు పని కట్టుకొని సోషల్ మీడియాలో తనపై చేసిన ఆరోపణలను ఖండిస్తున్నామన్నారు. అగ్రికల్చర్ కళాశాలతో పాటు హార్టికల్చర్ కళాశాలను స్థాపనకు, శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ ట్రస్టు ద్వారా రెండు దశల్లో సైపుల్లా కుటుంబం నుంచి 204 ఎకరాలు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందన్నారు. అన్ని రికార్డులు పరిశీలించి అధికారులతో సంప్రదించిన తర్వాత కొనుగోలు చేశానన్నారు. తాను బడుగు బలహీన వర్గాలకు సహాయం చేసే వ్యక్తిని అని అన్నారు. వారి ఆస్తులను కబ్జా చేసుకోనేవాల్సిన అవసరం తనకు లేదన్నారు. తన సొంత గ్రామంలో ఎస్సీలకు ఇంటి స్థలాల కోసం ఉచితంగా ఐదు ఎకరాలు ఇచ్చానన్నారు.. ఆలమూరుకు చెందిన ఇద్దరు ముగ్గురు వారి భూములను ఆక్రమించుకున్నానని పదేపదే తనపై ఆరోపణలు చేస్తున్నారని వారి వెనక ఎవరో ఉండి కథ నడిపిస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. తన ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వ్యవహరించినా, ఆధారాలు లేని ఆరోపణలు చేసినా చట్టపరంగా వెళతానని హెచ్చరించారు.

హిందూపురం సిడిపిఒగా వరలక్ష్మి

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం ప్రాజెక్టు సమగ్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారిగా ఎస్.వరలక్ష్మి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం జరుగుతున్న సాధారణ బదిలీల్లో భాగంగా ఆమె బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు సిడిపిఒగా పనిచేస్తున్న శాంతి నుండి ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ శాఖ పరిధిలో అమలు చేస్తున్న వాటిని అర్హత కలిగిన వారందరికీ లబ్ధి చేకూర్చేందుకు కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా అంగన్వాడీలను పూర్తిస్థాయిలో బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా అందరి సహకారంతో పని చేస్తానని ఆమె తెలిపారు.

ప్రత్యేక శ్రేణి కార్యదర్శిగా నరసింహమూర్తి

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం వ్యవసాయ మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శిగా నరసింహ మూర్తి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం హిందూపురం మండి మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కే.పీ శ్రీకాంత్ కార్యదర్శి ఎం.పీ. దీపక్ ఉపాధ్యక్షులు పి శ్యాంబాబు కోశాధికారి ఆదిశేషు, సహాయ కార్యదర్శి నాగ నిఖిల్, సభ్యులు జి.ఎల్ మల్లికార్జున తదితరులు కార్యదర్శిని మర్యాద పూర్వకంగా కలిశారు.

కదిరి శ్రీ చైతన్య విద్యాసంస్థను సీజ్ చేయాలి

ప్రజాశక్తి - కదిరి టౌన్



ఎంఇఒకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కదిరి పట్టణంలోనీ శ్రీ చైతన్య విద్యాసంస్థ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రీ ప్రైమరీకి అనుమతులు లేకుండా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తోందని ఆ విద్యాసంస్థను సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ నాయకులు కోరారు. ఈ మేరకు వారు శుక్రవారం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కదిరి మండల విద్యాశాఖ అధికారి చెన్నకృష్ణ అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టెక్నో, సిబ్యాచ్,ఐకాన్ పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తూ తల్లిదండ్రులు మోసం చేస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకొని పక్షంలో ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బాబ్జాన్, మహేష్ నాయక్, విజయ్ కుమార్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

BANK
Clerks & POs
SSC
CGL
CHSL
MTS
Staff Selection Commission
30 Years of Legacy
SI/కానిస్టేబుల్ EM/TM
RRB (రైల్వే)
ALP/TECHNICIANJE/ NTPCGROUP-D/RPF
RESULTS SUPER STAR
Sreedhar's
CCE Key to SuCCEss
COLLEGE FOR COMPETITIVE EXAMS
ANANTAPUR
08554 241007-9849397279

ప్రజాశక్తి
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

అనంత విద్యా వికాసం

అనంతపురం

తేది : 14-06-2025 8 పేజీలు

నాణ్యమైన విద్యాబోధనకు కృషి

డిఇఒ ప్రసాద్‌బాబు

- పాఠశాలలకు చేరిన పుస్తకాలు
- విద్యార్థులందరికీ పుస్తకాలు అందిస్తాం
- ప్రభుత్వ బడుల్లో ప్రవేశాల పెంపునకు కృషి
- జిల్లా విద్యాధికారి మండల ప్రసాద్ బాబు

వార్త 2లో

సుదీర్ఘకాలంగా ప్రశంసనీయమైన చరిత్ర కలిగి అద్భుతమైన మన్ననలు అందుకున్న విద్యా సంస్థ.
"విశ్వభారతి అంటే ఒక నమ్మకం"
VISWABHARATHI E.M. SCHOOL
SSC 2025 TOPPERS
595/600 S. THANVEER H.L. NO. 2525102837
591/600 B. SHEJAL PRAVEEN H.L. NO. 2525104107
590/600 S. IRFAN NAWAZ H.L. NO. 2525104169
589/600 M. YOGESH RAO H.L. NO. 2525103433
589/600 K.S. LAKSHMI THANMAYEE H.L. NO. 2525104858
588/600 B. VEERA SHIVA KUMAR H.L. NO. 2525103709
588/600 N. DARSHAN SAI H.L. NO. 2525104473
588/600 D. DHEERAJ VENKAT H.L. NO. 2525102575
588/600 S. SOFIYA H.L. NO. 2525102035
587/600 P. SHAISTA FATHIMA H.L. NO. 2525104285
587/600 B. SANJANA SOWDEEPTHI H.L. NO. 2525105018
586/600 B. NIKHIL H.L. NO. 2525103629
585/600 Y. SAI SPOORTHI H.L. NO. 2525105524
ADMISSION OPEN
నూతన విద్యా విధానానికి అనుగుణంగా ప్రతిష్టమైన ప్రణాళిక, నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందం.
సీట్లు పరిమితం అడ్మిషన్లకు సంప్రదించండి.
నిష్ణాతులైన ఉపాధ్యాయులు
శత శాతం ఫలితాలు
నగరానికి నడిబొడ్డున పాఠశాల ప్రాంగణం
సమగ్ర ప్రణాళిక
అందరికీ అందుబాటులో ఫీజులు
I.I.T. & Foundation తరగతులు
Activity ఆధారిత బోధన
Digital తరగతులు
కొవ్వూరు నగర్, అనంతపురం
నర్సరీ నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం

HYDERABAD ENGLISH MEDIUM SCHOOL - ANANTHAPURAMU
SSC RESLUTS 2024 - 2025
K RAJA REDDY 591/600
A DEVI SREE PRASAD 591/600
Hearty Congratulations to the Students, Parents & Dear Staff
B DEEPTHI 590/600
K YASWITHA 590/600
P B CHARAN 590/600
V SURYA TEJA 588/600
P NEELAKANTA 587/600
M HARSHAVARDHAN 586/600
D SHANMUKHA 581/600
M RAJESH 579/600
T MANJUNATH 577/600
K THARIF 576/600
G S THANUSH 574/600
D PRASHANTH 573/600
G DILEEP 570/600
M KOUSHIK 570/600
K BHANU PRAKASH 570/600
E LIKITHA SAI 568/600
A VARUN TEJA 565/600
D MUNAF 564/600
S YASHASWI 564/600
Y SUSHANTH 564/600
K MANOJ 563/600
P GURU CHARAN 561/600
E HARSHITHA 561/600
M KEDARESWAR 559/600
G JAYADEEP 557/600
S LAHARI 557/600
K MAHENDRA 556/600
A SOWMYA 553/600
N L SREENIVAS 552/600
Y NISHANTH 551/600
HYDERABAD EM SCHOOL ANANTAPURAM
Lolur cross, opp: Toyota show room Near Garladinne, Anantapuram
Hyderabademschoolatp@gmail.com
9912343015,9515857387,9966151451

నాణ్యమైన విద్యాబోధనకు కృషి

◆ పాఠశాలలకు చేరిన పుస్తకాలు ◆ విద్యార్థులందరికీ పుస్తకాలు అందిస్తాం

◆ ప్రభుత్వ బడుల్లో ప్రవేశాల పెంపునకు కృషి ◆ జిల్లా విద్యాధికారి మండల ప్రసాద్ బాబు

ప్రజాశక్తి - అనంతపురం సిటీ

జిల్లాలో పాఠశాలలు ఈ నెల 12న పున:ప్రారంభం అయిన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి పాఠశాలలను సిద్ధంగా ఉంచామని జిల్లా విద్యాధికారి మండల ప్రసాద్ బాబు తెలిపారు. ప్రజాశక్తి విద్యా ప్రత్యేక సంచిక సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతం కోసం అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో కలెక్టర్ నేతృత్వంలో పకడ్బందీగా పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన, నిష్ణాతులైన ఉపాధ్యాయులు, పుస్తకాలు, యూనిఫాం, టై, షూష్ వంటి సౌకర్యాలతో పాటుగా ఈ ఏడాది సర్వేపల్లి రాధాకృష్ణ మిత్ర కిట్‌ను అందిస్తున్నట్లు చెప్పారు. మధ్యాహ్న భోజనం పథకం నాణ్యతగా అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులూ పడకుండా అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు తదితర సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దష్టి సారించామని తెలిపారు. పాఠశాల ప్రారంభం రోజున పుస్తకాలు, బ్యాగులు, యూనిఫాం అందజేయాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని తెలియజేశారు. పాఠశాలల్లో ఈ ఏడాది ప్రవేశాల పరిస్థితి, నూతన విద్యావిధానంలో భాగంగా తొమ్మిది రకాల పాఠశాలల నిర్వహణ, జిల్లాలో విద్యా హక్కు చట్టం అమలు, డిఎస్‌సి పరీక్షలు నిర్వాణపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు చెప్పారు.

ప్ర: ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది ప్రవేశాలు ఎలా ఉండబోతున్నాయి? ప్రవేశాల పెంపునకు మీరు తీసుకున్న చర్చలేమిటి.?

డిఇఒ : ప్రభుత్వ పాఠశాలల్లో ఈ సంవత్సరం ప్రవేశాలు పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రుల్లో నమ్మకంగా పెంచే దిశలో ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశాం. నాణ్యత ప్రధాన అజెండాగా ఏడీలు, ఎంఇఒలు, ఉపాధ్యాయులు సమిష్టి కృషి చేసే దిశలో ప్రణాకలు రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పాఠ్య పుస్తకాలు, బ్యాగులు, ఇతర కిట్లను అందిస్తున్నామన్నారు. పిల్లలకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని చెప్పారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల వైపు చూసే అవకాశం ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఎంత మంది చేరతారనేది ఈ నెలాఖరులో తెలుస్తోంది.

ప్ర: ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన తొమ్మిది రకాల పాఠశాలల విధానం అమల్లో భాగంగా జిల్లాలో ఎటువంటి కసరత్తు ప్రారంభించారు.?

డిఇఒ : ప్రభుత్వం వెలువరించిన ఉత్తర్వులు మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులు ఇప్పటికే కసరత్తు చేశారు. జిల్లాలో కొత్తగా ఫౌండేషన్ స్కూళ్లు రానున్నాయి. పాఠశాలలను బేసిక్ పాఠశాలలుగా రూపాంతరం చెందటంతో పాటుగా పలు మోడల్ ప్రైమరీ స్కూళ్లగా మారనున్నాయి.

ప్ర: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా భావిస్తున్న మెగా డీఎస్సీ నిర్వహణ ప్రశాంతంగా సాగేందుకు ఎటువంటి చర్యలు చేపట్టారు.?

డిఇఒ : జిల్లాలో డీఎస్సీ పరీక్షలు ప్రశాంతంగా సాగేందుకు అన్ని రకాలా చర్యలు చేపట్టాం. జిల్లా వ్యాప్తంగా 7 సెంటర్లలో పరీక్షల నిర్వహణ జరుగుతోంది. జూన్ నెల చివర వరకు డీఎస్సీ పరీక్షలు కొనసాగుతాయి.

ప్ర: విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రయివేటు పాఠశాల్లో పేద పిల్లలకు 25 శాతం సీట్ల కేటాయించాలన్న ప్రభుత్వ ఆదేశాలు ఎంత వరకు జిల్లాలో అమలయ్యాయి.?

డిఇఒ : విద్యా హక్కు చట్టం ప్రకారం పేద పిల్లలకు కేటాయించాల్సిన 25 శాతం కోటా అమలుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నాం. విద్యార్థులు కోరుకున్న చోట జిల్లాలో విద్యార్థులకు ప్రయివేట్ పాఠశాలల్లో ప్రవేశాలు కల్పిస్తున్నాం.

ప్ర: బడిబయట పిల్లలను బడిలో చేర్పించేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు.?

డిఇఒ : జిల్లాలో పిల్లల ఎడ్యుకేషన్ సమాచార నివేదిక ఆధారంగా ప్రభుత్వ పాఠశాలల నుంచి వెళ్లిపోయిన విద్యార్థులను గుర్తిస్తున్నాం. వారు వేరే ప్రాంతాలకు వెళ్లారా? లేక బడి మానేశారా? అన్న అంశాలను పరిశీలిస్తున్నాం. మానేసేవారిని గుర్తించి ప్రభుత్వ పాఠశాలలకు రప్పించేలా చర్యలు తీసుకుంటాం.

ప్ర: జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ ఎలా సాగింది.?

డిఇఒ : ఉపాధ్యాయుల ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా బదిలీల ప్రక్రియను నిర్వహించాం. బదిలీలకు సంబంధించి తలెత్తిన సమస్యలను కమిషనరేట్‌కు తెలియజేసి ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాం. ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధాయుల కోరిక మేరకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో సుమారుగా 4 వేల మందికి పైగా ఎస్‌జిటిలకు మ్యానువల్ ఎంపిక విధానంకు ఆమోదం లభించిండంతో ఆ మేరకు బదిలీ ప్రక్రియను నిర్వహించాం.

ప్ర: జిల్లాలో నాణ్యమైన విద్యను అందించడానికి, ఉత్తమ ఫలితాల సాధనకు ఎటువంటి ప్రణాళికలు అమలు చేయనున్నారు.?

డిఇఒ : 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి మెరుగైన ఫలితాలను సాధించేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందిస్తున్నాం. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం.

డిఇఒ ప్రసాద్‌బాబు

అందుకనుగుణంగా ఉపాధ్యాయులను సిద్ధం చేస్తాం. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే ఆ దిశగా కషి చేస్తాం. పదో తరగతి ఫలితాల్లో ఈ సంవత్సరం కొంత మేర ఉత్తీర్ణత శాతం తగ్గింది. ఫలితాలను సమీక్షించుకుని రాబోవు సంవత్సరంలో జిల్లాను మొదటి ఐదు స్థానాల్లో నిలబెట్టే లక్ష్యంతో ముందుకు వెలుతున్నాం.

నూతన హంగులతో శ్రీ మురారి స్కూల్

కరస్పాండెంట్ పతకమూరి ముత్యాలు

ప్రజాశక్తి - అనంతపురం సిటీ

నగరలోని కళ్యాణదుర్గం రోడ్డు శ్రీ మురారి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నూతన హంగులతో నాణ్యమైన విద్యను అందించేందుకు సిద్ధమైందని కరస్పాండెంట్ ముత్యాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో పాఠశాలకు చెందిన వర్షిత 572 మార్కులు సాధించి ప్రతిభ చాటిందన్నారు. పాఠశాలకు చెందిన స్పందిన 516, అక్మల్ 507, రఫీ 503, ఘణి 502 మార్కులను సాధించారన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాల యాజమాన్యంతో పాటుగా ఉపాధాయుల కృషి తల్లిదండ్రుల తోడ్పాటు ఎంతో ఉందన్నారు. చదువుతో పాటుగా ఆట పాటలు, పోటీ పరీక్షలు, సమ్మర్ క్యాంపుల నిర్వహణ, తల్లిదండ్రుల మీటింగులు, యోగా, మెడిటేషన్, ఆర్ట్, డ్యాన్స్, ఫీల్డ్ ట్రిప్స్ వంటి అన్ని సౌకర్యాలను అందిస్తున్నట్లు చెప్పారు. సాధారణ విద్యార్థులనుండి అసాధారణ ఫలితాలు సాధించటమే లక్ష్యంగా తాము కృషి చేస్తున్నట్లు చెప్పారు. నర్సరీ నుంచి పదవ తరగతి వరకు అడ్మిషన్లు జరుతున్నాయని తెలియజేశారు.

కళ్యాణదుర్గం రోడ్డులోని మురారి పాఠశాల

విద్యార్థులతో 'శ్రీచైతన్య' పాఠశాల ఏజీఎం సుబ్బారెడ్డి, ఉపాధ్యాయ బృందం

అత్యుత్తమ ఫలితాలు.. 'శ్రీచైతన్య' సొంతం

ఆరుగురికి 596 మార్కులు

ప్రజాశక్తి-అనంతపురం

పదో తరగతి ఫలితాలలో అనంతపురం జోన్ శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఆరుగురు విద్యార్థులు 596 మార్కులు సాధించారు. దీంతో బుధవారం నగరంలోని కమ్మభవన్ సమీపంలోని శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమానికి ఆ విద్యా సంస్థల ఏజిఎం సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కమ్మభవన్ బ్రాంచ్ నుంచి వి.రోహిత్‌సాయి-596, అనంతపురం-3 రెసిడెన్షియల్ క్యాంపస్ నుంచి కె.వికాస్‌రెడ్డి-596, ఐపిఎల్ క్యాంపస్ నుంచి ఎస్.లక్ష్మీచాతుర్య-596, గుంతకల్లు-3 బ్రాంచ్ నుంచి టిఆర్.దీక్షిత్-596, హిందూ పురం బ్రాంచ్ నుంచి సి.శోభికలక్ష్మి-596, గోరంట్ల బ్రాంచ్ నుంచి పి.వివేకానందరెడ్డి 596 మార్కు లతో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. నలుగురికి-595, 56 మంది 590కి పైగా మార్కులు సాధించారన్నారు. అకడమిక్ షెడ్యూల్‌కు తోడు విద్యార్థుల కృషి, పట్టుదల, ఉపాధ్యాయుల అంకుటిత దీక్ష, అంకితభావం, తల్లిదండ్రుల సహకారంతోనే ఇంతటి ఘనవిజయం సాధ్యమైందని, వీరందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ విశ్వనాథ్, సమీనాఖాన్, తబస్సుమ్, వెంకటేష్, నరేష్, పర్వీన్‌భాను, నేత్రావతి, శాంత, శ్రీదేవి, రాధిక, కరీం, కోఆర్డినేటర్లు రాధాకృష్ణ, తిరుమలేష్, నాగభూషణం, ఇర్షాద్, డీన్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో తేజ కళాశాల సత్తా

ప్రజాశక్తి - అనంతపురం

ఇంటర్మీడియట్ ఫలితాల్లో అనంతపురం 'తేజ జూనియర్ కళాశాల' విద్యార్థులు ప్రభంజనం సష్టించింది. కళాశాలకు చెందిన రమ్య బైపీసీ విభాగంలో 991 మార్కులు సాధించి స్టేట్ టాపర్‌గా నిలిచింది. సీనియర్ ఇంటర్ బైపీసీలో రమ్య 991, విజయలక్ష్మి 987, ఫాతిమా సుమయా 986, నవనీద్ కష్ణ 986, మానస 984, వినుత 983 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో రేష్ణవి 435, కృష్ణచైతన్య 430, నవనీత 430, అక్షర 429, ప్రజ్ఞరెడ్డి 427 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో కీర్తిశ్రీ 465, షమీరా 465, ఇందువర్ధన్ రెడ్డి 464, నారాయణరెడ్డి 464, లోహిత్ రెడ్డి 463, నితిన్ 463, సతీష్‌రెడ్డి 462, వరుణ్ సందేశ్ 462, హరిప్రియ రెడ్డి 462, చంద్రపౌర్ణమి 462, ఎం.కావ్య 462, యశ్వంత్‌రెడ్డి 461, పూజితరెడ్డి 460, హేమంత్‌కుమార్ 460, రాకేష్ 460 మార్కులు సాధించారు. ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను తేజ జూనియర్ కళాశాల యాజమాన్యం అభినందించింది. ఈ సందర్భంగా తేజ విద్యాసంస్థల డైరెక్టర్ తేజేశ్వర్ రెడ్డి, ఛైర్‌పర్సన్ ఉమాదేవి మాట్లాడుతూ కళాశాల స్థాపించిన రెండేళ్లలోనే తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల కషి, నిష్ణాతులైన అధ్యాపకుల బోధన కారణంగానే తమ కళాశాలకు ఇంతటి విజయం సాధ్యమైందన్నారు. భవిష్యత్‌లోనూ మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

రామ్‌నగర్‌లోని నూతన కళాశాల భవనం

డైరెక్టర్ తేజేశ్వర్‌రెడ్డి



‘లోటస్ కిడ్స్’ లో అంతర్జాతీయ విద్యా ప్రమాణాలు

విద్యా సంస్థ ఫౌండర్ డాక్టర్ నిర్మలానంద్

ప్రజాశక్తి-అనంతపురం

అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థులను తీర్చిదిద్దటమే లక్ష్యంగా ‘లోటస్ కిడ్స్’ విద్యాసంస్థను ప్రారంభించినట్లు ఫౌండర్ డాక్టర్ నిర్మలానంద్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ అమెరికన్ స్టాండర్డ్ స్థాయిలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యార్థుల్లో ప్రీ-ప్రైమరీ ఎడ్యుకేషన్ స్థాయి నుంచి సృజనాత్మకను పెంచడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. బట్టీ విధానానికి స్వస్తి పలుకుతూ.. యాక్టివిటీ బేస్డ్ శిక్షణ అందిస్తున్నట్లు వివరించారు. పునాది స్థాయి నుంచి పిల్లలకు చక్కటి విద్యాబుద్ధులు అందించటం కోసమే ‘లోటస్ కిడ్స్’ ప్రీ-ప్రైమరీ స్కూల్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. మల్టిపుల్-ఇంటెలిజెన్స్, యాక్టివిటీ-బేస్డ్ లర్నింగ్ విధానం ద్వారా నాణ్యమైన విద్య, చైల్డ్‌కేర్‌ను అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. తమ ప్రీస్కూల్ దృష్టి అంతా.. నైపుణ్యం కలిగిన ప్రీ-ప్రైమరీ టీచర్ల విజ్ఞానవంతమైన కమ్యూనిటీని సృష్టించడం, అదే సమయంలో అసాధారణమైన, నాణ్యమైన ప్రారంభ బాల్య విద్య, డే-కేర్ సేవలను సహేతుకమైన ఛార్జీలతో అందిస్తున్నట్లు వివరించారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కార్పొరేట్‌కు ధీటుగా ప్లేస్కూల్, నర్సరీ, కిండర్ గార్డెన్, ప్రీకెలో మెరుగైన శిక్షణ ఇస్తున్నామన్నారు. 1 నుంచి 8వ తరగతి వరకూ ఐఐటి,యుఎస్‌ఎ కరికులం, ఎన్‌సిఇఆర్‌టి సిలబస్‌లో శిక్షణ అందించేందుకు అపార అనుభవం ఉన్న ఉపాధ్యాయులను నియమించినట్లు తెలిపారు. పాఠశాలలో డిజిటల్ క్లాస్‌రూములు ఏర్పాటు చేశామన్నారు. చదువుతో పాటు యోగా, క్రీడలు, కంప్యూటర్ కోడింగ్, ఒలింపియాడ్ ట్రైనింగ్, యాజమాన్య నిరంతర పర్యవేక్షణ, ఎసి తరగతి గదులు, వైద్యుల పర్యవేక్షణ తదితర సదుపాయలు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన విద్యా ప్రమాణాలే లక్ష్యంగా ‘లోటస్ కిడ్స్’ ముందుకెళ్తోందన్నారు.

కరస్పాండెంట్ డా॥నిర్మాలానంద్

అందరికీ అందుబాటులో కంప్యూటర్ విద్య

‘టిక్ట్’ కంప్యూటర్ శిక్షణ కేంద్రం డైరెక్టర్ శోభన్‌బాబు

శోభన్ బాబు

ప్రజాశక్తి-అనంతపురం

సామాన్యులకు అతి తక్కువ ఫీజులతో కంప్యూటర్ విద్యను చేరువ చేయడానికి ‘టిక్ట్’ శిక్షణా కేంద్రం పని చేస్తోందని కేంద్రం డైరెక్టర్ శోభన్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ 30ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో అనంతపురం నగరం నడిబొడ్డున రఘువీరా టవర్స్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ అనంతపురం మెయిన్ వారితో వేలాదిమంది యువతీ యువకులు, మహిళలు ఉద్యోగులు ప్రభుత్వ ప్రభుత్వ, ఇతర సంస్థల ఉద్యోగులు కింది స్థాయి సిబ్బందికి తక్కువ ఖర్చులో అన్నిరకాల కంప్యూటర్ పరిజ్ఞానంపై శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. ప్రధానంగా కంప్యూటర్ బేసిక్స్, ఎమ్మెస్ ఆఫీస్, సి లాంగ్వేజ్, సి ప్లస్ ప్లస్, జావా, పైతాన్, ట్యాలీ ప్రైమ్‌టాలీ ఇయర్ పి, ఒరాఖిల్, ఫోటోషాప్, వెబ్ డిజైనింగ్ ప్రాజెక్ట్స్ వంటి కోర్సులతోపాటుగా స్పోకెన్ ఇంగ్లీష్ గ్రామర్ ప్రజెంటేషన్ స్కిల్స్ పబ్లిక్ స్పీకింగ్ స్కిల్స్ సాఫ్ట్ స్కిల్స్ లైఫ్ స్కిల్స్ ఇంటర్వ్యూ స్కిల్స్ వంటి అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. ఇందుకు నిష్ణాతులైన సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. మూడు వసంతాలుగా తమ సేవలను గుర్తించి ఉమ్మడి అనంతపురం ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. కంప్యూటర్ పరిజ్ఞానం సామాన్యులకు అందించాలని ధృఢ సంకల్పంతో కృషి చేస్తున్నామన్నారు. వేసవి సెలవులతోపాటు నిరంతరం శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తమ వద్ద శిక్షణ తీసుకున్న వేలాదిమంది పలు రకాల ఉపాధి రంగాల్లో స్థిరపడ్డారని చెప్పారు. మరిన్ని వివరాలకు సెల్.. 76808 70095, 8985229888 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

కంప్యూటర్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు





కార్పొరేట్‌కు దీటుగా 'లక్ష్మి' విద్యాసంస్థలు

కరస్పాండెంట్ మధుసూదన్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం నగరంలోని పాతూరులో ఉన్న "లక్ష్మి" విద్యాసంస్థలు ప్రతిభా పాటవాలకు చిరునామాగా నిలిచాయి. ప్రజాశక్తి ఎడ్యుకేషనల్ స్పెషల్ సందర్భంగా లక్ష్మి గ్రూపు అధినేత ఎం.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ లక్ష్మి సినర్జీ పాఠశాల ఆహ్లాదకరమైన వాతా వరణంలో సువిశాలమైన ఆటస్థలం, తదితర మౌలిక వసతులతో విద్యార్థులకు విద్యా బోధనకు అనువైన సంస్థగా పేరుగాంచింద న్నారు. సుదీర్ఘకాలంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తున్న తమ విద్యాసంస్థ ప్రజల ఆదరణ పొందుతోందన్నారు. తన తల్లి ఆశయం మేరకు నాణ్యమైన విద్యాబోధనే లక్ష్యంగా విద్యాసంస్థలను నెలకొల్పి ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. పోటీ ప్రపంచానికి దీటుగా తమ పాఠశాలలో విద్యాబోధన అందిస్తున్నామని చెప్పారు.. విద్యతో పాటు ఆట, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో దాగి ఉన్న కళాతృష్ణను వెలికి తీసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా మన్నారు. రెండు దశాబ్దాలకు పైగా తమ పాఠశాల నుంచి మంచి విద్యార్థులను తయారు చేశామన్నారు. మెరుగైన ఉత్తీర్ణతతో విద్యార్థులు పాఠశాల కీర్తిని ఇనుమడింపజేయడం ఆనందం గా ఉందన్నారు. విద్యా బోధనలో ఉపాధ్యాయు ల కృషి, విద్యార్థుల తల్లిదండ్రుల ప్రోత్సాహం, సహకారాలతో మంచి ఫలితాలు సాధిస్తున్నా మని తెలిపారు. నూతన సొంత పక్కా భవనాల్లో అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని వసతు లతో అనుభజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యా బోధన అందిస్తున్నామని తెలిపారు. తక్కువ ఫీజులు వసూలు చేస్తున్నామని తెలిపారు. లక్ష్మి గ్రూపు విద్యాసంస్థల్లో విద్యాబోధన అంటే విద్యా వికాసానికి రాజమార్గంగా గుర్తింపుపొందామని, అందులో తన సతీమణి ప్రిన్సిపల్ ప్రార్థనారెడ్డి కృషి ఎంతో ఉందని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సీసీ కెమెరాల పర్యవేక్షణలో విద్యాసంస్థలను నిర్వహిస్తున్నట్లు వివరించారు.

లక్ష్మీ హైస్కూల్ విద్యార్థులు పదిలో అద్భుతమైన ఫలితాలు సాధించారని కరస్పాండెంట్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. జోష్నాశ్రీ 594, సి. గీతికా 594, రుత్విక్ పవన్ రెడ్డి 594, హఫసన ఫిర్దోస్ 593, మహమ్మద్ రిహాన్ 593, లలిత్ కుమార్ రెడ్డి 593, దివిజేష్ రెడ్డి 592 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఏడు మంది విద్యార్థులు 590 మార్కులు, 39 మంది 580 మార్కులు, 570 ఆపైన సాధించిన విద్యార్థులు 67మంది, 560 ఆపైన సాధించిన విద్యార్థులు 97 మంది, 550 ఆపైన సాధించిన విద్యార్థులు 117 మంది ఉన్నారన్నారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులు, వారికి సహకరించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అభినందించారు.

విద్యారంగంలో కలికితురాయి 'ఉషోదయ'

పాఠశాల కరస్పాండెంట్ మద్దయ్య

ప్రజాశక్తి-అనంతపురం

అనంత విద్యారంగంలో ఉషోదయ పాఠశాల కలికితురాయిగా మారింది. సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధిస్తున్నామని పాఠశాల కరస్పాండెంట్ మద్దయ్య తెలిపారు. విద్యారంగంలో విశేష అనుభవంతో నాణ్యమైన విద్యను అందించేందుకు ఉషోదయను ప్రారంభించినట్లు వివరించారు. ప్రతిఏటా ఉత్తమ ఫలితాలు సాధిస్తూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీస్తున్నట్లు చెప్పారు. అపార అనుభవం ఉన్న ఉపాధ్యాయులతో క్షేత్రస్థాయిలో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో అర్షియా 583, రుషిత 582 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు, అందుకు కృషిచేసిన ఉపాధ్యాయ బృందాన్ని కరస్పాండెంట్ మద్దయ్య అభినందించారు.

టాటా ఇంప్రింట్స్‌తో 'సంసిధ్' ఒప్పందం

ప్రజాశక్తి-అనంతపురం

సుదీర్ఘమైన విద్యా విధానంతో సంసిధ్ గ్రూప్ ప్రముఖ సంస్థ టాటా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ నేపథ్యంలో ఇటీవల స్థానిక సప్తగిరి సర్కిల్ లోని అలెగ్జాండర్ హోటల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ ఒప్పందాన్ని లాంఛనంగా ప్రారంభించారు. సంసిధ్ గ్రూప్ ఛైర్మన్, ఫౌండర్ వాసా శ్రీనివాసరావు మాట్లాడుతూ టాటా ఒప్పందం ఎంతో గొప్పదన్నారు. 15ఏళ్ల నుంచి 12 వేల మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత ఉందన్నారు. ఇండియా మొత్తంగా సృజనాత్మకమైన విద్యా విలువలతో అందిస్తున్నామని తెలిపారు. సంసిధ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, టాటా ఇంప్రింట్స్ మధ్య అద్భుతమైన కొత్త సహకారాన్ని అందిస్తున్నామని తెలిపేందుకు సంతోషిస్తున్నట్లు తెలిపారు.

టాటా ఇంప్రింట్స్‌తో సంసిధ్ ఒప్పందాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, యాజమాన్యం

అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో సంసిధ్ విద్యాసంస్థలు విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అత్యుత్తమ ప్రమాణాలతో విద్యను అందిస్తుందని తెలిపారు.

అత్యుత్తమ ఫలితాలకు కేరాఫ్.. 'సాయి ఫ్రెండ్స్'

ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థికి పుష్పగుచ్ఛం అందిస్తున్న కరస్పాండెంట్ మధు

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న సాయి ఫ్రెండ్స్ పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. పాఠశాల చెందిన డి.యాస్మిన్ 592, బి. రాహుల్ నాయక్ 579, ఎం.నరేంద్ర 573, వి.హర్షిణి 564, పి.సుదర్శన్ నాయుడు 561, బి.గ్రీష్మ 547, జి.జస్వంత్ యాదవ్ 549, పి.సుమంత్ 547, ఎస్.చాంద్ బాషా 535, ఎం.జయవంశీ 534, ఎస్.భరత్ కుమార్ 515, జి.సందీప్ 506, బి.సాయి ధనుష్ 501 మార్కులు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మధు విద్యార్థులను అభినందించారు.

అసాధారణ ఫలితాలకు 'విశ్వ భారతి' కేంద్రబిందువు

కరస్పాండెంట్ అనసూయదేవి

ప్రజాశక్తి-అనంతపురం

కరస్పాండెంట్ అనసూయదేవి మాట్లాడుతూ 30 ఏళ్లుగా నాణ్యమైన విద్యను అందిస్తూ ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతు న్నామని తెలిపారు. ఐఐటి స్థాయి శిక్షణతో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే అనంతపురం ఉమ్మడి జిల్లాలో ప్రత్యేక గుర్తింపుగా విశ్వభారతి గుర్తింపు పొందిందని తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలు విభాగాల్లో అద్భుతమైన ప్రతిభ కనపర్చారన్నారు. పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాదించిన విద్యార్థులను హైస్కూల్ హెచ్ఎం ఆశా సుల్తానా, ప్రైమరీ హెచ్ఎం సుగుణాకర్, ఉపాధ్యాయులు అభినందించారు.

అనంతపురం నగరంలోని కొవ్వూరు నగర్‌లోని విశ్వభారతి ఇంగ్లీష్ మీడి యం హై స్కూల్ విద్యార్థులు 10 ఫలితాల్లో సత్తా చాటారు. పాఠశాలకు చెందిన తస్వీర్ 595 మార్కులు సాధించి జిల్లా స్థాయి స్టాపర్ గా నిలిచాడు. సేజల్ ప్రవీణ్ 591, ఇర్ఫాన్ నవాజ్ 590 మార్కులు సాధించి సత్తా చాటారు. 30 మంది 571 మార్కులకు పైగా సాధించారు. 500 మార్కులుపైగా 70 మంది విద్యార్థులు తెచ్చుకున్నారు. ఈ సంద ర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అనసూ యదేవి, సుగుణాకర్, హెచ్ఎం ఆశా సుల్తానా, ఉపాధ్యా యులు విద్యార్థులను అభినందించారు.

చరిత్ర తిరగరాస్తున్న 'సాయి విజ్ఞాన్'

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం మూడవ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో విజయకేతనం ఎగురువేశారు. కె. రోహిత్ 575, వరుణ్ సందేష్ 574, మహ్మద్ ఆరీజ్ 571, కె.స్రవంతి 552, జె.జశ్వంత్ 549, బి.మణిచరణ్ 538, జి.కొట్టి సుబ్రమణ్యం 535, కె.రమేష్ 535, ఎం.పవన్‌కుమార్ 531, డి.మహిధర్ 528, సి.దివ్యాంజలి 524 మార్కులు సాధించారు. విద్యార్థులు సాధించిన ప్రతిభను స్కూల్ డైరెక్టర్లు ఎంపీ.శ్రీనివాసులు, కరుణాకర్ బాబు, ప్రిన్సిపల్ జి.లావణ్య రామ్‌లు అభినందించారు.

574/600

571/600

552/600

‘శ్రీ సరస్వతి’లో అసాధారణ ఫలితాలు

ప్రజాశక్తి అనంతపురం సిటీ

సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించిన విద్యా సంస్థ శ్రీ సరస్వతి విద్యానికేతన్ అని కరస్పాండెంట్ సి.రామచంద్ర తెలిపారు. ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న ఉద్దేశంతో నగరంలోని పాపంపేటలో శ్రీ సరస్వతి విద్యానికేతన్‌ను ఏర్పాటు చేశామన్నారు. అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో విద్యాబోధన ఇప్పిస్తున్నామన్నారు. 2024-25 సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో తమ పాఠశాలకు చెందిన డి.బాబూలాల్ 574, ఎస్.ఫైరోజా బాను 559, యస్.అఫ్రీన్ 552, పి.అయిషా ముస్తక్ 542, కె.అక్షయ్ కుమార్ 541 మార్కులు సాధించి పాఠశాల టాపర్లుగా నిలిచారన్నారు. తమ పాఠశాల 99 ఉత్తీర్ణత శాతాన్ని సాధించిందన్నారు. రోజువారి ప్రాథమిక బోధనకు ఒక పీరియడ్ కేటాయించామన్నారు. పాఠాల వారీగా స్లిప్ పరీక్ష నిర్వహిస్తామన్నారు. ఐఐటి నీట్ ఫౌండేషన్‌తో విద్యాబోధన చేస్తున్నట్లు తెలిపారు. ఆధునికమైన సైన్స్ ల్యాబ్, లైబ్రరీ కలిగి ఉన్నామన్నారు.

కరస్పాండెంట్ రామచంద్ర

‘పది’ ఫలితాల్లో అఫ్లాటస్ గ్లోబల్ స్కూల్ హవా

ప్రజాశక్తి అనంతపురం

అనంతపురం నగరంలోని అఫ్లాటస్ గ్లోబల్ స్కూల్ పది ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిందని కరస్పాండెంట్ సాల్మన్‌రాజ్ తెలిపారు. పాఠశాల చెందిన నేహంత్ రెడ్డి 591 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచారన్నారు. 38 మంది విద్యార్థులు 550 కంటే ఎక్కువ, 58 మంది విద్యార్థులు 500 కంటే ఎక్కువ, 11 మంది 500 కంటే తక్కువ మార్కులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, అందుకు వెన్నంటి నిలిచిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసాద్, చిన్ని పాల్గొన్నారు.

గుణాత్మకమైన విద్యకు కేరాఫ్ “టాగ్”

ప్రజాశక్తి - అనంతపురం సిటీ

అనంతపురం రాంనగర్‌లోని టాగ్ పబ్లిక్ స్కూల్ గుణాత్మకమైన విద్యకు కేరాఫ్ అడ్రస్ అని కరస్పాండెంట్ ఇర్ఫాన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ పిల్లల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రాక్టికల్ నాలెడ్జ్‌తో విద్యా విధానంలో టాగ్‌లో అమలు జరుగుతుందన్నారు. పాఠశాలలో కిండర్ గార్డెన్ నుంచి పదవ తరగతి వరకు అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. పాఠశాలలో క్వాలిఫైడ్ టీచింగ్ స్టాఫ్, ఎఫెక్టివ్ లర్నింగ్, కో స్కోలస్టిక్ ఆక్టివిటీస్, పబ్లిక్ స్పీకింగ్ స్కిల్స్ వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు తెలిపారు. ఎన్‌సిఇఆర్‌టి ఐఐటి సిలబస్‌ను అందిస్తున్నట్లు చెప్పారు. ఇంట్రాక్టివ్ ఇంగ్లీష్ ట్రైనింగ్, స్పోకెన్ ఇంగ్లీష్ ప్రోగ్రామ్ ప్రాజెక్టు వర్క్స్, ఎడుఎక్స్‌పో, సైన్స్ ఫేర్ వంటిని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పిల్లల ఉజ్వలమైన భవిషత్తుకు టాగ్ భరోసాగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటుగా ఆటపాటలు పోటీ తత్వ పరీక్షలకు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.

పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విజయపరంపర

ప్రజాశక్తి-అనంతపురం

లోలూరు సమీపంలోని హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు 10 ఫలితాలలో సత్తా చాటారు. పాఠశాల చెందిన దేవి శ్రీ ప్రసాద్ 591 మార్కులు రాజారెడ్డి 591 మార్కులు దీప్తి 590 మార్కులు యశ్విత 590 మార్కులు భానుచరణ్ 590 మార్కులు సాధించి అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం సుబ్బారెడ్డి ప్రతాపరెడ్డి విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు.

దేవీశ్రీప్రసాద్(591)

రాజారెడ్డి(591)

దీప్తి(590)

యశ్విత(590)

‘ట్రెల్లిస్’లో సాంకేతిక విద్యాభోధన

గుణాత్మకమైన విద్యావిధానం అమలు
ట్రెల్లిస్ విద్యాసంస్థ అధినేత వడ్ల శ్రీకాంత్

ప్రజాశకి-అనంతపురం

భవిష్యత్తు తరాల కోసం ఉన్నత ఆశయాలతో చక్కటి విద్యాసంస్థను అనంతపురం నగరవాసులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు జీసస్‌నగర్‌లోని ‘ట్రెల్లిస్’ విద్యాసంస్థ అధినేత వడ్ల శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో తాము సంస్థను ప్రారంభించినప్పటి నుంచి విద్యార్థులకు క్షేత్రస్థాయిలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. నాణ్యమైన విద్య కోసం తల్లిదండ్రులు పడుతున్న ఆందోళనను దృష్టిలో ఉంచుకుని విద్యారంగంలో తమకు ఉన్న సుదీర్ఘ అనుభవంతో ట్రెల్లిస్ స్కూల్‌ను ప్రారంభించినట్లు వివరించారు. చదువుతోపాటు ఆటపాటలు నిర్వహిస్తూ ప్రపంచంతో పోటీపడేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులను రాబోయే శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దన్నట్లు వివరించారు. ఐటి రంగంలో సుదీర్ఘకాలంగా వివిధ ప్రముఖ సంస్థల్లో 14 సంవత్సరాలుగా పనిచేసిన తాము విద్యార్థులకు చక్కటి విద్యనందించాలని పాఠశాల రంగంలోకి అడుగుపెట్టినట్లు చెప్పారు. 2010లో రావూస్ డిగ్రీ కళాశాలతో ప్రారంభమైన తన విద్యారంగ జీవితంలో ట్రెల్లిస్ ఒక మైలు రాయిగా నిలిచిందన్నారు. కరోనా కష్ట కాలంలోను ప్రజలు తమపై నమ్మకంతో కలిసి అడుగువేశారని.. ఆ అడుగు నేడు మంచికి నాంది పలికిందన్నారు. విలువైన నాణ్యతా ప్రమాణాలతో తమ విద్యాసంస్థలో పరిమిత విద్యార్థులు, సుదీర్ఘ అనుభవం ఉన్న ఉపాధ్యాయులు, ప్రణాళికాబద్ధమైన తరగతి గదులు, డిజిటల్ స్టడీ బోర్డులు, పుస్తకంతోపాటు ఫిజికల్, ఎమోషనల్ యాక్టివిటీస్ అందిస్తున్నట్లు చెప్పారు. ప్రీప్రైమరీ నుంచి పదవ తరగతి వరకూ ఐసిఎస్ఇ సిలబస్ అందిస్తున్నామన్నారు. చదువులో విద్యార్థులకు ప్రోత్సాహం అందించేందుకు ఉత్తమ విద్యార్థులను విదేశాలకు ఫీల్డ్ ట్రిప్స్ తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ఫీల్డ్ ట్రిప్స్‌కు ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు వ్యవసాయం, అనుబంధ రంగాలు, వాణిజ్య వ్యాపారాలు, పలు రంగాలపై అవగాహన కోసం ప్రత్యేక్షంగా విద్యార్థులను తీసుకెళ్లి వివరించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. విద్యారంగంలో అపార అనుభవం ఉన్న డైరెక్టర్ యలిశెట్టి అనిల్‌తేజ నిరంతరం పర్యవేక్షిస్తారన్నారు. విద్యార్థులకు చదువుతో పాటుగా క్రమశిక్షణ, కల్చర్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చి చక్కటి మార్గంలో పయణించేలా ట్రెల్లిస్ స్కూల్ కృషి చేస్తోందన్నారు.

ఫౌండర్ వడ్ల శ్రీకాంత్

డైరెక్టర్ అనిల్‌తేజ

అనంతలో ఇస్రో అనుబంధ అంతరిక్ష ప్రయోగశాల

అనంతపురంలోని “ది ట్రెల్లిస్ స్కూల్”, అత్యాధునిక ఇస్రో-అనుబంధ అంతరిక్ష ప్రయోగశాలను ప్రారంభించడంతో అంతరిక్ష విద్య, పరిశోధనలను ప్రోత్సహించడంలో గణనీయమైన ముందడుగు వేసిందని ఆ పాఠశాల కరస్పాండెంట్ వడ్ల శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఇటీవల ది ట్రెల్లిస్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇస్రో అనుబంధ అంతరిక్ష ప్రయోగశాల అంతరిక్ష పరిశోధన ప్రయోగశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పేస్ అప్లికేషన్ సెంటర్, ఇస్రో - అహ్మదాబాద్ డైరెక్టర్ డాక్టర్ నీలేష్ ఎం.దేశాయ్ హాజరయ్యారు. స్పేస్ ల్యాబ్ ప్రారంభోత్సవంతో పాటు, “ది ట్రెల్లిస్ స్కూల్” వార్షిక దినోత్సవం “కోరస్-25” జరుపు కున్నారు. ఈ కార్యక్రమం ఆకర్షణీయమైన ప్రదర్శనల ద్వారా విద్యార్థుల అసాధారణ ప్రతిభను ప్రదర్శించింది. ఈ సందర్భంగా డా॥నీలేష్ ఎం.దేశాయ్ అంతరిక్ష పరిశోధన, ప్రాముఖ్యత, అనువర్తనాలపై ఆయన తెలియజేశారు. వ్యోమిక స్పేస్ అకాడమీతో భాగస్వామ్యం ద్వారా ఇస్రోతో ట్రెల్లిస్ అనుసంధానం కుదుర్చుకుందని, ఈ భాగస్వామ్యం పట్ల కరస్పాడెంట్ శ్రీకాంత్‌రెడ్డి ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ప్రయోగశాలను ప్రారంభిస్తున్న ఇస్రో - అహ్మదాబాద్ డైరెక్టర్ డాక్టర్ నీలేష్ ఎం.దేశాయ్

THE TRELLIS SCHOOL
ANANTAPURAM
CAMBRIDGE UNIVERSITY PRESS & ASSESSMENT KNOWLEDGE PARTNER

ANDHRA PRADESH'S 1st

Affiliated ISRO Centre
DR. NILESH M DESAI SPACE CENTRE

BEYOND TEXTBOOKS
lies the world of possibilities!

Building Independence in every Trellisian

CAMBRIDGE UNIVERSITY PRESS & ASSESSMENT KNOWLEDGE PARTNER
THE TRELLIS SCHOOL
ANANTAPURAM
Inspiring young minds
Developing global citizens!

- Residential
- Semi Residential
- Day-Scholar

Seats are subject to availability
28 students / section

ICSE Curricullam

Visit Our Website
www.trellisedu.com

12-3-836, Jesus Nagar, Near Harihara Temple, Ashok Nagar, Anantapuram - 515001
3-71-1, Dr. D N Nagar, Beside Meenakshi Iris apartment, Bellary Road, Anantapuram.

About School
The Trellis School experience reflects both an exceptional academic outcome and exceptional 'rounded' experience in a co-educational environment. Students can be confident they are involved in the highest quality teaching and learning environment with a cohort of like-minded peers. Additionally, students enjoy a wide variety of co-curricular opportunities through music, sport, clubs and tours.

Advantages of our School
- Only school has biggest skating rink and synthetic running Track
- Only School has the Piano and Drums Music Laboratories
- Only school has official knowledge partnership with Cambridge

REACH US ON
+91 7989972903
+91 9154256606
+91 9154036607

Samsidh Estd 2009 Group of Schools
holistic learning with
TATA CLASSEDGE Imprints

A POWERFUL COLLABORATION FOR FUTURE-READY LEARNERS

Tata ClassEdge joins hands with Samsidh for one reason: our proven approach works. With a decade of success blending character, mindfulness, and academics, we shape confident, compassionate achievers — one student at a time.

విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు అండగా నిలిచిన తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు హృదయపూర్వక ధన్యవాదములు

ADMISSIONS OPEN
THE SCHOOL YOUR CHILD DESERVES

GRADE I – X
FUTURE-READY LEARNING

PRE-PRIMARY WITH
TATA EARLYEDGE

OUR METHODOLOGY RESULTED IN
34% OF OUR STUDENTS SCORED ABOVE 90% IN CBSE GRADE X BOARD EXAM
4X THE NATIONAL AVERAGE (8.4%)
100% PASS RATE IN GRADE X & XII CBSE.

GIVE YOUR CHILD THE SAMSIDH ADVANTAGE - CHARACTER | COMPETENCY | CREATIVITY
VISAKHAPATNAM | NARSAPURAM | KURNOOL | VINUKONDA | ANANTAPUR | AMALAPURAM | VEMPALLI | CHITTOOR
PRE-PRIMARY TO GRADE XI — BOOK A TOUR TODAY!
1800 274 9998 | 9100314498 / 99 samsidh.in